# బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మద్దు

- తెలంగాణలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు
- ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఎదులాపురం : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 24 : దేశంలోని వివిధ రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్ పాలనలో ఉన్న అక్కడి ప్రజలకు పింఛన్ రూ.2016, రైతు బీమా, రైతు బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి సంక్షేమ పథకాలు ఎందుకు లేవు? తెలంగాణలో సీఎం కేసీఆర్ పది సంవత్సరాల నుంచి అమలు చేస్తున్నారని ఎన్నిక సమయంలో కాంగ్రెస్, బీజేపీ అధికారంలో వస్తా ఏదో చేస్తామని జూటా ప్రచారం చేస్తున్నారని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడ, శాంతినగర్, రవీంద్రనగర్, బొక్కలగూడ, కోలిపూర కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రోడ్ షో నిర్వహించారు. ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు తిలకం దిద్ది, మంగళహారతులతో స్వాగతం పలకారు. దారి పొడవునా పూల వర్షాలు కురిపించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మీ దగ్గరికి వచ్చిన సమయంలో ఇతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న అక్కడ ఆసరా పింఛన్ రూ.2016 ఎందుకు ఇవ్వడం లేదని నిలదీయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని పార్టీల నాయకులు కాపీ కొడుతున్నారని గుర్తు చేశారు. ఆదిలాబాద్‌ను రూ.5వేల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 30 జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, వార్డు కౌన్సిలర్లు రాజు, రామెల్లి శ్రీలత, నాయకులు రాము, చిన్నపటేల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం: ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటున్న జోగు రామన్న

### మసీదేల వద్ద ప్రచారం

ఎదులాపురం, నవంబర్ 24 : ఆదిలాబాద్‌లోని గుల్జార్, మదీనా మసీదుల్లో శుక్రవారం ప్రార్థనలు చేసుకొని బయటకు వస్తున్న ముస్లిం సోదరులను ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న కలిశారు. కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకుంటూ తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు



ఎదులాపురం: సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న జోగు రామన్న సతీమణి రమ

ఎదులాపురం, నవంబర్ 24 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి జరుగుతుందని జోగు రామన్న సతీమణి జోగు రమ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే హౌసింగ్ బోర్డు కాలనీలో బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ విడుదల చేసిన మ్యానిఫెస్టో ఇతర పార్టీలకు ధీటుగా ఉన్నాయన్నారు. కేసీఆర్ భరోసాతో ప్రజలకు ఎంతో మేలవుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం మమత, మాజీ కౌన్సిలర్ దేశెట్టి ప్రభావతి, జోగు రమణి, బండారి అనూష, అత్యం, ఆశమ్మ, కొప్పుల రాణి, అబ్బిడి సరిత, జీవిత, లావణ్య, స్వప్న, సంధ్య, విమల, కాలనీవాసులు పాల్గొన్నారు.

### 49వ వార్డులో..



ఆదిలాబాద్‌రూరల్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 24 : పట్టణంలోని 49వ వార్డులో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రకాశ్, సతీశ్, నాయకులు అశోక్, రఘునాథ్, కృష్ణ పాల్గొన్నారు.

### ఆకోలిలో..

జైనథ్, నవంబర్ 24 : మండలంలోని ఆకోలి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కేశవ, నాయకులు పరమేశ్వర్, రమేశ్, ఎంపీటీసీ భోజన్న పాల్గొన్నారు.

### బేల మండలంలో..



చాందపెల్లిలో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న బేల జడ్పీటీసీ అక్షిత

జైనథ్(బేల), నవంబర్ 24 : బేల మండలంలోని చాంద్‌పెల్లి గ్రామంలో జడ్పీటీసీ అక్షిత పవార్ ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌పవార్, చాంద్‌పెల్లి సర్పంచ్ జంగ్‌షావ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జోగు రామన్నను గెలిపించాలి

ఎదులాపురం, నవంబర్ 24 : ఈ నెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఐఎం పార్టీ పట్టణ కార్యదర్శి, కోఆప్షన్ సభ్యుడు రోహిద్ అన్నారు. సంజయ్‌నగర్, భుక్తాపూర్, వడ్డెరాకాలనీలో ఎంఐఎం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ముద్దసీర్, పోశెట్టి, సల్మాన్, నోమన్ పాల్గొన్నారు.



ఎదులాపురం : వడ్డెరకాలనీలో..

## 133 కేసులు.. 17 మంది అరెస్టు



రైల్వే స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న గంజాయితో ఉన్న బ్యాగ్

ఎదులాపురం, నవంబర్ 24 : ఎన్నికల నేపథ్యంలో గత నెల 9వ తేదీ నుంచి నేటి వరకు ఆదిలాబాద్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. 133 కేసులు నమోదు చేసి 17 మందిని అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ స్టేషన్ పరిధిలో 23650 లీటర్ల ఇప్పపువ్వు పానకంను ధ్వంసం చేసి 34 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వివిధ బెల్టుషాపులపై దాడులు నిర్వహించి 136.98 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. 42 గంజాయి మొక్కలను ధ్వంసం చేసి 10.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశామన్నారు. సుంకం(పన్ను) చెల్లించని 3.75 లీటర్ల మద్యం, 678 లీటర్ల తెల్లకల్లు, 697.53 లీటర్ల దేశీదారును స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.44 లక్షలకు పైగా ఉంటుందని తెలిపారు. నకిలీ మద్యాన్ని గుర్తించడం కోసం తెలంగాణ ప్రభుత్వం VERIT APP ను రూపొందించడం జరిగిందన్నారు.

## చిన్న వయసులో ప్రపంచ రికార్డు



అద్వైరుషిని అభినందిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

ఎదులాపురం, నవంబర్ 24 : చిన్న వయసులో ప్రపంచ నోబెల్ రికార్డు సాధించిన అద్వైరుషిని శుక్రవారం జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు. ఆదిలాబాద్ వాసులైన టీచర్ రాజమోహన్ సునీత మనవడు డాక్టర్ నటరాజ్ కీర్తి కుమారుడు రెండు సంవత్సరాల నాలుగు నెలల వయసు (అద్వైరుషి) ప్రపంచంలోని అత్యధిక మేధస్సు కలిగిన చిన్నారులలో ఒకరు. నోబెల్ వరల్డ్ రికార్డు సంస్థ నుంచి(అధిక జ్ఞాపక శక్తి ఉన్న అతిచిన్న వయసు) అనే టైటిల్ సాధించాడు. పిజిల్స్‌ను సెకండ్ల వ్యవధిలో సాధిస్తూ, అదేవిధంగా ఇంగ్లీష్ అక్షరాలు, సంఖ్యలు, పండ్లు, కూరగాయలు, రంగులు, ఆకారాలు, జంతువులు వాహనాలు, శరీర భాగాలు అన్ని చెప్పగలిగే సామర్థ్యం ఉన్నందున ఈ అవార్డు సాధించడం జరిగిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ అవార్డును సాధించినందుకు ఎస్పీ ప్రత్యేకంగా చిన్నారిని తల్లిదండ్రులను అభినందించారు. చిన్నవారి వెంట తాత రాజ్‌మోహన్, తల్లి కీర్తి ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు మైనార్టీల మద్దతు

నార్నూర్, నవంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీకే మైనార్టీల మద్దతు ఉంటుందని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగల్‌కొండ, ఇలియాస్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే ముస్లింల మద్దతు ఉంటుందని, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ ప్రకాశ్, ఉత్తమ్, యూసఫ్‌పటేల్ పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 24 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం సిరికొండ మండలంలోకి కన్నపూర్, కన్నపూర్‌తండా, ముత్యంపేట్ గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, పిట్ల విజయ్‌కుమార్, నాగోరావ్, శంకర్ పటేల్, రాజుపటేల్ పాల్గొన్నారు.